

వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 22 మార్చి, 2026 | పేజీలు : 06

## రాజకీయ నాయకులకు నిబంధనలు వర్తించవా?




వివరాలు మెయిన్‌లో...

## రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం

సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్



వివరాలు మెయిన్‌లో...

# నిర్మల్‌లో సెగలు పుట్టిస్తున్న చికెన్..!



కిలో రూ.340 దాటిన 'కోడి' సామాన్యుడి కంచంలో ముక్క కరువే..!

**ప్రజాపక్షం/నిర్మల్:**వేసవి కాలం ఇప్పుడిప్పుడే తన ప్రతాపాన్ని చూపిస్తుండటంతో,నిర్మల్ జిల్లాలో ఉష్ణోగ్రతలతో పాటు చికెన్ ధరలు కూడా పోటాపోటీగా పెరుగుతున్నాయి.మార్చి రెండో వారంలోనే భానుడు నిప్పులు చెరుఉగుతుండటంతో,ఆ వేడి చికెన్ సెంటర్ల వద్ద స్పష్టంగా కనిపిస్తోంది.ఆదివారం వచ్చిందంటే కిక్కిరిసి పోయే చికెన్ షాపులు,ప్రస్తుత ధరల ధాటికి కాస్త వెలవెలబోతున్నాయి.కిలో చికెన్ కొనాలంటే సామాన్యుడు తన బడ్జెట్‌ను తలకిందులు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**ధరల పరుగు..రికార్డుల హోరు..**

వారక్రితం వరకు కిలో రూ.220 నుండి రూ.240 మధ్య ఊగిసలాడిన స్కిన్‌లెస్ చికెన్ ధర,శనివారం సాయంత్రానికి ఏకంగా రూ.340 మార్కును తాకింది.ఇక మధ్యతరగతి ప్రజలు ఇష్టపడే బోన్‌లెస్ చికెన్ ధర కిలో రూ.680 కి చేరగా,లెగ్ పీస్ ప్రియులు రూ.450 చెల్లించాల్సి వస్తోంది.మరోవైపు మటన్ ధర కిలో రూ.1000 కి చేరడంతో,మటన్ తినలేక చికెన్ వైపు చూస్తున్న సామాన్యులకు ఇక్కడ కూడా చుక్కలు కనిపిస్తున్నాయి.''ముక్క లేనిదే ముద్ద దిగని'' పరిస్థితి నుంచి ''ధర చూస్తే ముక్క కోనే ధైర్యం చాలని'' పరిస్థితికి జిల్లా వాసులు చేరుకున్నారు.

**ఉత్పత్తి..'గాలి'కి ..నిర్వహణ 'భారీ' గా...**

నిర్మల్ జిల్లాలో ఎండల తీవ్రత పెరగడం కోళ్ల పెంపకంపై తీవ్ర ప్రభవం చూపుతోంది.సాధారణ బ్రాయిలర్ ఫారాల్లో వేడిచి తట్టుకోలేక కోళ్లు మృత్యువాత పడుతున్నాయి.దీంతో నష్టాలు భరించలేక చిన్న తరహా రైతులు షెడ్లను ఖాళీ చేస్తున్నారు.ప్రస్తుతం కేవలం ఎన్విరాన్మెంట్ కంట్రోల్ (ఈసి) సౌకర్యం ఉన్న ఫారాల్లో మాత్రమే కోళ్ల పెంపకం సాగుతోంది.అయితే,వీటిలో ఏసీలు,కూలరు, భారీ ప్యాన్ల నిర్వహణ కోసం విద్యుత్ బిల్లులు తడిసి మోపెడవుతున్నాయి.ఈ అదనపు భారాన్ని వ్యాపారులు వినియోగదారుల నుంచే వసూలు చేస్తుండటంంతో ధరలు అదుపులేకుండా పెరుగుతున్నాయి.

**డిమాండ్ పెరగడానికి కారణాలివే..!**

ఒకవైపు ఉత్పత్తి తగ్గుతుంటే,మరోవైపు డిమాండ్ మాత్రం విపరీతంగా పెరుగుతోంది.ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో పాటు రంజాన్ పవిత్ర మాసం నడుస్తోంది.శుభకార్యాలకు,ఇఫ్తార్ విందులకు చికెన్ తప్పనిసరి కావడంతో జిల్లాలో రోజువారీ అమ్మకాలు 15మెట్రిక్ టన్నుల నుంచి 20 టన్నులకు పైగా పెరిగాయి.సరఫరా తక్కువగా ఉండటం,డిమాండ్ ఎక్కువగా ఉండటంతో ఇదే అదునుగా వ్యాపారులు ధరలనున పెంచేస్తున్నారు.

**గుడ్డు సైతం ఘాటే..!**

యుద్ధ మేఘాల వల్ల అంతర్జాతీయ ఎగుమతులు నిలిచిపోయి కొద్ది రోజులు ఊరటనిచ్చిన కోడిగుడ్డు ధరలు,ఇప్పుడు మళ్లీ హాట్ టాపిక్ అయ్యాయి.ఎండల వల్ల లేయర్ ఫారాల్లో ఉత్పత్తి 20 శాతం వరకు పడిపోయింది. దీంతో వారం క్రితం రూ.4 ఉన్న హోల్‌సెల్ ధర ఇప్పుడు రూ.4 .50కి చేరగా,రిటైల్ మార్కెట్‌లో వినియోగదారుడు ఒ క్కో గుడ్డుకు రూ.5 నుండి రూ.6 వరకు సమర్పించుకోవా ల్సి వస్తోంది.

మొత్తానికి నిర్మల్ జిల్లాలో ఎండల సెగ కంటే చికెన్ ధరల సెగే ఎక్కువగా వినిపిస్తోంది.రానున్న రోజుల్లో ఎం డలు మరింత ముదిరితే,ఈ ధరలు ఇంకెన్ని రికార్డులను తిరగరాస్తాయోనని జిల్లా ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/పిట్లం:** జుక్కల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే మంగళవారం పిట్లంలో జరిపిన రంజాన్ పండగలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లీం సోదరులను ఆలింగనం చేసుకుని వారికి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. నెల రోజుల పాటు అల్లాహ్‌కు ఆయా సమయాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లీంలు కఠోర ఉపవాసదీక్షను గురించి కొనియాడారు. అదేవిధంగా మాజీ కోఫ్షన్ సభ్యులు కరీంకు మైనార్టీ సోదరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బైంసాలో భద్రతా ఏర్పాట్ల సమీక్ష

**ప్రజాపక్షం/బైంసా:**బైంసా పట్టణంలో రంజాన్ ప్రార్థనలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి.స్వయంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల,దగ్గరుండి పర్యవేక్షిస్తూ భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.రంజాన్ పండుగ సందర్భంగా బైంసా పట్టణంలోని ఈద్గా వద్దకు పెద్ద ఎత్తున ప్రార్థనలు చేసుకోవడానికి ముస్లిం సోదరులు వచ్చారు.ఈ గుంపులో ముగ్గురు చిన్నారులు తప్పిపోయారు.దీంతో వెంటనే అక్కడే ఈద్గా వద్ద ఉన్న జిల్లా ఎస్పీ స్వయంగా అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసి,చిన్నారులను త్వరగా గుర్తించి క్షేమంగా కుటుంబాలకు చేర్చేలా చర్యలు తీసుకున్నారు.అనతనరం వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించి,చిన్నారులకు చాక్లెట్లు పంచి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.తప్పిపోయిన చిన్నారుల కొరకు పోలీస్ ఔట్ పోస్ట్ పెట్టటం జరిగింది.ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూశారు.జిల్లాల్లో ముస్లింం ప్రార్థనలు అంతా ప్రశాంతంగా ముగిసాయి.ఈ పర్యవేక్షణలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,తో పాటు ఏ ఎస్పీ సాయికిరణ్,ఇన్స్పెక్టర్లు మల్లేష్,ప్రవీణ్‌కుమార్,సాయి కుమార్,ఎస్.ఐ అశోక్,ఆర్ ,ఎస్.ఐలు రవి,సాయి కృష్ణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ నేతల 'అలైబలై'



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని నిర్మల్ జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ముఖ్య నాయకులు శనివారం ఉదయం ఆత్మీయ కలయికను నిర్వహించారు.పార్టీ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సయ్యద్ హైదర్ నివాసానికి వెళ్లిన జిల్లా నాయకులు,ఆయనకు పండుగ శుభాకాంక్షలు తెలియజేసి అలైబలై తీసుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు ఒకరికొకరు స్వీట్లు తినిపోంచుకుంటూ పండుగ సంతోషాన్ని పంచుకున్నారు.అనంతరం మాట్లాడుతూ..పండుగలు మనషుల మధ్య సోదరభావాన్ని,మత సామరస్యాన్ని,ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ నిర్మల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బైండ్ల శ్రీనివాస్,జిల్లా జనరల్ సెక్రెటరీ సిహెచ్ వినోద్ కుమార్,జిల్లా ట్రెజరర్ అబ్దుల్ సాదిక్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ వసంతరావుతో పాటు ఇతర పార్టీ ముఖ్య కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# నిర్మల్ నుంచి కాశీ,అయోధ్యకు ప్రత్యేక బస్సు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**పుణ్యక్షేత్రాలను దర్శించుకోవాలనుకునే భక్తుల కోసం నిర్మల్ ఆర్టీసీ డిపో సువర్ణావకాశాన్ని కల్పిస్తోంది.ఏప్రిల్ 5వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు నిర్మల్ బస్టాండ్ నుండి కాశీ,అయోధ్య వంటి ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రాలకు ప్రత్యేక బస్సు సర్వీసును ప్రారంభిస్తున్నట్లు డిపో మేనేజర్ కే.పండరి తెలిపారు.ఈ యాత్రలో భాగంగా మధ్యప్రదేశ్‌లోని మైహర్ శారదా దేవి శక్తిపీఠం,ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ త్రివేణి సంగమం,కాశీ విశ్వనాథ్ జ్యోతిర్లింగం,విశాలాక్షి శక్తిపీఠం,అన్నపూర్ణ,కాలభైరవ దేవాలయాలతో పాటు 84 ఘాట్లు,ధన్వంతరి బావిని భక్తులు సందర్శిచవచ్చు,వీటితో పాటు అయోధ్యలోని బాలరాముడు,సరయూ నది,శ్రీరామ పట్టాభిషేక స్థలం,లక్నో సమీపంలోని నైమిశారణ్యం,గోమతి నది,చక్రతీర్థం,ఉజ్జయిని జ్యోతిర్లింగం,శక్తిపీఠం,ఓంకారేశ్వర్ జ్యోతిర్లింగాలను దర్శించుకునే వీలుంటుంది.మొత్తం 7 రోజుల పాటు సాగే ఈ యాత్రలో 4 శక్తిపీఠాలు,3 జ్యోతిర్లింగాలను సందర్శించవచ్చని,ఈ యాత్ర ముగించుకుని బస్సు ఏప్రిల్ 11న తిరిగి నిర్మల్ చేరుకుంటుందని డిపో మేనేజర్ వివరించారు.ఈ ప్రయాణానికి ఒక్కొక్కరికి 8000 రూపాయల బస్సు ఛార్జీ ఉంటుందని పేర్కొన్నారు.సురక్షితమైన,సుఖవంతమైన ప్రయాణం కోసం భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఈద్గా వద్ద వేలాది మంది ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**నిర్మల్ పట్టణంలోని ముస్లిం సోదరుల రంజాన్ పండుగను అత్యంత ఘనంగా జరుపుకున్నారు.పట్టణంలోని ప్రధాన ఈద్గా వద్ద వేల సంఖ్యలో ముస్లింలు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ వేడుకల కోసం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నేతృత్వంలో పటిష్టమైన ఏర్పాట్లు చేశారు.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఇబ్బంది కలగకుండా శామియానా,మ్యాట్లు,సౌండ్ సిస్టమ్‌తో పాటు వాటర్ బాటిళ్లను కూడా అందుబాటులో ఉంచారు.ప్రార్థనల అనంతరం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి అప్పాల గణేష్ చక్రవర్తి ముస్లిం మత పెద్దలకు,ప్రజలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.

## ఎమ్మెల్యే రామారావు పటేల్ సన్మానించిన నాయకులు..



**ప్రజాపక్షం/బైంసా :**తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ ఫర్ సాలిడారిటీ(టి.ఎస్.ఏ.ఎస్) తరపున ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ కలిసి,ఐఐఐటి సమస్యలపై ఇటీవల అసెంబ్లీ సమావేశంలో మా విద్యార్థుల తరపున గత మెత్తి,మా అభిప్రాయాలను ముందుకు తీసుకెళ్లినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశాము.ఈ సందర్భంగా టి.ఎస్.ఏ.ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కె.అఖష్ యాదవ్ ఎమ్మెల్యేని శాలువాతో సన్మానించారు.నిర్మల్ జిల్లా టిఎస్ఏఎస్ విభాగ అధ్యక్షుడు కె.కేశవ్ పటిల్ కూడా హాజరై ఐఐఐటిలో జరుగుతున్న సమస్యలన్నింటినీ వివరంగా ఎమ్మెల్యేకి వివరించారు.విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే ముందుకు రావడం పట్ల టిఎస్ఏఎస్ సంఘం హర్షం వ్యక్తం చేస్తూ,త్వరలోనే న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేసింది.

## రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు



**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారి కళ్యాణోత్సవం ఈ నెల 24న వైభవంగా నిర్వహించేందుకు గ్రామస్తులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు శనివారం జరిగిన సమావేశంలో ఆలయ కమిటీ, గౌడ సంఘం సభ్యులు వివరాలను వెల్లడించారు. ఆలయంలో కళ్యాణమహోత్సవం సందర్భంగా ఈ నెల 17వ తేది నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఇందులో ప్రధాన ఘట్టమైన రేణుక ఎల్లమ్మ కళ్యాణమహోత్సవం ఈ నెల 24న జరగనుంది. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఎడపల్లి మండలంలోని గౌడ కుటుంబాల సభ్యులు జోగెత్తే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గౌడ సంఘ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సరుకులు అందజేత

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో గ్రామసర్పంచ్ బుర్ర మురళీగౌడ్ పారిశుద్య కార్మికులకు నిత్యవసర సరుకులు, సేఫ్టి కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు గ్రామంలో అనేక సేవలు అందిస్తున్నారని, వారి సేవలు అభినందనీయం అన్నారు. గ్రామం పరిశుభ్రతకు వారు చేస్తున్న కృషి చాలా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నగేష్, ఉపసర్పంచ్ గొల్ల స్వామి, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, గొల్ల భిక్షపతి, పిల్లి మధు, తలారి హనుమంతు, గుర్రాల కుమార్, గాండ్ల ఆంజనేయులు, బొమ్మిడాల ప్రభు, పిల్లి వెంకటయ్య, గుర్రాల బాలేష్, పెద్దపులి సతీష్, కమ్మరి రాము, కమ్మరి మదుసుదన్, యువకులు ఉన్నారు.

## పిట్లంలో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/పిట్లం:** ముస్లీంల పవిత్రమైన పండుగ రంజాన్ పండగను పురస్కరింపకుని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు రంజాన్ వేడుకల్లో పిట్లంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లీం సోదరులను ఆలింగనం చేసుకుని వారికి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. అల్లా అందరి కుటుంబాల్లో సుఖ సంతోషాలు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కుమ్మరి చంద్రశేఖర్, నాయకులు రాంరెడ్డి, జొన్న మోహన్‌రెడ్డి, ఒంటరి శపథంరెడ్డి, జుక్కల్ నియోజకవర్గ యువజన అధ్యక్షుడు ఇంరోజ్, మోయిన్, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులకు సన్మానం

**ప్రజాపక్షం / జన్నారం :**జన్నారం మండలంలోని వివిధ గ్రామాలలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన గౌడ కులస్తులను శనివారం జన్నారం మార్కెట్ హాల్‌లో ఘనంగా సన్మానించారు. పొనకల్ గౌడ సంఘం అధ్యక్షుడు పోడేటి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చింతలపల్లె సర్పంచ్ పంజాల సురేష్ గౌడ్, వార్డు సభ్యులు పోడేటి మల్లేష్ గౌడ్, నాయిని రమేష్ గౌడ్, బుర్రగడ్డ జగన్ గౌడ్, నాయిని భూమా గౌడ్లను శాలువాలతో సత్కరించారు. ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై సమాజ సేవలో ముందుండాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. అదేవిధంగా జన్నారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన గాజుల లింగన్న గౌడ్, ఉపాధ్యక్షుడు అమరగొండ సతీష్ గౌడ్లను కూడా గౌడ సంఘం నేతలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు బాలసాని శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు మూల భాస్కర్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు వోల్లాల నర్సాగౌడ్, వివిధ గ్రామాల గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## హనుమాన్ మాలలో ఉండి రక్తదానం చేసిన ఆపద్బాంధవులు

**ప్రజాపక్షం / పెంచికలపేట్ :**మంచిర్యాల జిల్లా ఆసుపత్రిలో అత్యవసర శస్త్రచికిత్స అనంతరం చికిత్స పొందుతున్న పెంచికలపేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన ఒక మహిళకు బి పాజిటివ్ రక్తం అవసరం కాగా యువ నాయకులు స్పందించి రక్తదానం చేశారు. శనివారం ఈ విషయం తెలుసుకున్న అగర్‌గూడ మాజీ సర్పంచ్ పాలే సుధాకర్, చేడ్వాయి గ్రామానికి చెందిన యువ నాయకుడు పాలే మహేష్ (దేవాన్ష్ ట్రేడర్స్) మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు. హనుమాన్ ఉపవాస దీక్ష మాలలో ఉన్నప్పటికీ ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళను కాపాడేందుకు రక్తదానం చేయడం విశేషం. వారి ఈ సహాయస్ఫూర్తి బాధిత కుటుంబానికి ఎంతో ఉపశమనం కలిగించింది. సమాజంలో ఇలాంటి సేవాభావం కలిగిన వ్యక్తులు ఉండటం గర్వకారణమని స్థానికులు కొనియాడారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన పాలే సుధాకర్, పాలే మహేష్‌లకు బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రకృతి సాగుతోనే ఆరోగ్యకర సమాజం

### జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్..



**ప్రజాపక్షం/దిలావర్‌పూర్:**దిలావర్‌పూర్ మండలంలోని కాల్వ గ్రామంలో రసాయనిక ఎరువులు తగ్గించి,ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయడం ద్వారానే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని జిల్లా వ్యవసాయ అధికారి(డి.ఏ.ఓ) అంజి ప్రసాద్ పిలుపునిచ్చారు.'నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్'(ఎన్.ఎం.ఎన్.ఎఫ్) కార్యక్రమంలో భాగంగా శనివారం కాల్వ గ్రామంలో సర్పంచ్ బ్యాగరి రోజా అధ్యక్షతన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విచక్షణారహితంగా రసాయనిక పురుగు మందులు వాడటం వల్ల భూమి నిస్సారమవడమే కాకుండా ఆరోగ్యం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు.కనీసం తమ కుటుంబ అవసరాల కోసమైనా ఒక ఎకరంలో ప్రకృతి సాగు చేపట్టాలని సూచించారు.ఈ క్యాక్రమంలో చించోలి(బి) గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయదారుడు నల్ల మన్మోహన్ రెడ్డి పాల్గొని,గత 20 ఏళ్లుగా తాను గడించిన అనుభవాలను,మార్కెటింగ్ మెళకువలను రైతులకు వివరించారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ రెడ్డి,ఏఈఓ శ్రీవాణి,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువతి మృతి

**ప్రజాపక్షం/ధర్మపురి :** కట్టుకున్న భార్యపై అనుమానం పెంచుకున్న భర్త ఆమెను అంతమొందించేందుకు పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ యువతి మృతిచెందింది.ధర్మపురి ఎస్సై జి.మహేష్ కథనం ప్రకారం జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణానికి చెందిన బడుగు నవీన్ మసీదు రమ్య (22) ను నాలుగేళ్ళ క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు.వివాహమైన కొంతకాలానికి వారి మధ్య అనేక విషయాలలో గొడవలు మొదలయ్యాయి.ఈక్రమంలో పెద్ద మనిషుల సమక్షంలో పలుమార్లు చర్చలు జరిగాయి.వీరి మధ్య గొడవలు యధావిధిగా కొనసాగగా రమ్య గత ఐదు నెలలుగా పట్టణంలోనే ఉంటున్న తల్లివద్ద ఉంటోంది.ఈక్రమంలో భార్యపై కోపం పెంచుకున్న నవీన్ ఈనెల 16న భార్య దగ్గరికి వెళ్లి వెంట తెచ్చుకున్న పెట్రోల్ ని రమ్యపై పోసి నిప్పంటించాడు.తీవ్రంగా గాయపడిన రమ్యను స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ లో చికిత్స కోసం తరలించారు. వరంగల్ లోని ఎంజిఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రమ్య శనివారం మృతిచెందినట్లు ఎస్సై మహేష్ తెలిపారు.మృతురాలి తల్లి రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని నిందితుడిని రిమాండ్ కు తరలించినట్లు ఆయన తెలిపారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న జిల్లా జడ్జి

**ప్రజాపక్షం/తలమడుగు:**తలమడుగు మండలంలోని బరంపూర్ గ్రామంలో వెలసిన పురాతన శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామిని జిల్లా సెషన్స్ జడ్జి కె. ప్రభాకర్ రావు దంపతులు శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వారికి అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జడ్జి దంపతులకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జడ్జి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హనుమాన్ మందిరాల్లో ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** పిఆర్‌టియు టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పుల్గం దామోదర్‌రెడ్డి మంగళవారం నిజాంసాగర్ మండలంలోని పిట్లం హైదరాబాద్ హైవేలో గల అచ్చంపేట్ బ్రాహ్మణపల్లి గేటు వద్ద గల అంజనాద్రి ఏకశిలా విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ అంజనాద్రి వ్యవస్థాపకులు కిషోర్ ఆలయాన్ని నిర్మించి ఈ ప్రాంతాన్ని భక్తి మార్గంలో మరింత ముందుకు నడిపించడం అభినందనీయమని కొనియాడారు. అలాగే పాఠశాలలకు మౌళిక వసతుల కల్పనకు విరాళాలు అందించడం ఆయన గ ఒప్పతనానికి నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయు కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడు కుషాల్, ఆయా మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా, మండలాల భాద్యులు పాల్గొన్నారు.

## బిసి ,ఎస్‌సి,ఎస్‌టి జెఎసి మండల పట్టణ కమిటీ నియామకం



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంలోని విశ్వకర్మ సంఘం భవనంలో శనివారం బిసి ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశానికి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మానవ కిషన్ ,ప్రధాన కార్యదర్శి పడాల శ్రీనివాస్ ,జెఎసి జిల్లా ఇన్‌చార్జి దువ్వాక శివ మహారాజ్ లు పాల్గొని వారి ఆధ్వర్యంలో మండల ,పట్టణ బిసి ,ఎస్‌సి,ఎస్‌టి జెఎసి కమిటీని నియమించారు .మండల అధ్యక్షుడిగా తాడూరి శ్రీనివాస్ చారి,ఉపాధ్యక్షుడు ఎనగందుల తిరుపతి,ప్రధాన కార్యదర్శిగా బాలే అశోక్ ,పట్టణ అధ్యక్షులుగా, శాతల్ల లక్ష్మణ్ ,ఉపాధ్యక్షులు ఎనగందుల అశోక్ ,ప్రధాన కార్యదర్శి గంగాధర మధుసూదన్ లను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసి ,ఎస్‌సి,ఎస్‌టిల హక్కులు ఆత్మగౌరవం రాజ్యాధికారం కోసం భవిష్యత్తులో అనేక పోరాటాలకి సిద్ధం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కచ్చు కొమురయ్య,నర్సాపురం రవీందర్,చౌటపల్లి తిరుపతి ,కట్ట మహేష్ ,సిరికొండ తిరుపతి ,పొనగంటి రాజారత్నం,మేకల ప్రేమ్ ,సిరికోట భూమయ్య ,జేరిపోతుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్య రక్షణకు ప్రకృతి వైద్యం మేలు

డాక్టర్ సమీరా రెడ్డి

**ప్రజాపక్షం / చెన్నూరు :**మహిళలు తమ జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధుల నుండి ఉపశమనం పొందవచ్చని సత్య ప్రకృతి వైద్య, యోగ, ఆయుర్వేద చికిత్సాలయం వ్యవస్థాపకులు డాక్టర్ సమీరా రెడ్డి తెలిపారు. శనివారం చెన్నూరు శ్రీనగర్ కాలనీలో నిర్వహించిన స్త్రీ ఆరోగ్య అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ 13 ఏళ్ల వయసు నుండి వృద్ధుల వరకు మహిళల్లో తలెత్తే వివిధ ఆరోగ్య సమస్యలను వివరించారు. సరైన సమయంలో వ్యాధులను గుర్తించకపోవడం వల్ల చాలామంది జీవితాంతం మందులపై ఆధారపడుతూ, అనవసర శస్త్రచికిత్సలు, హార్మోన్ థెరపీ, స్టెరాయిడ్ల వాడకంతో ఆర్థికంగా, ఆరోగ్యపరంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వైద్యం, యోగ ద్వారా జీవనశైలి రుగ్మతలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. నిత్యం చేసుకునే చిన్న చిన్న మార్పులతో మందులు లేకుండా ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవచ్చో వివరించారు. అనంతరం పుర అధ్యక్షురాలు పద్మ మాట్లాడుతూ ఇలాంటి అవగాహన సదస్సులు అన్ని వార్డుల్లో నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ సమీరా రెడ్డిని ఆమె ఘనంగా సత్కరించారు. కాలనీ వాసులు పుర అధ్యక్షురాలితో పాటు కౌన్సిలర్లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మెడ స్రవంతి, సుంకరి శిరీష, సుద్దపల్లి సునీత, చెన్నూరు స్వప్న, కొప్పుల ప్రభాకర్, సత్య ప్రకృతి వైద్యాలయ వ్యవస్థాపకులు పాటు సత్యనారాయణ రెడ్డి, పాటు వెంకట లక్ష్మి , కాలనీ వాసులు పాల్గొన్నారు.

## పత్తి చేనులో పసికందు వదిలివేత

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం వల్లగొండ గ్రామపంచాయతీ సీతానగర్ శివారులో పత్తి చేనులో పసికందును వదిలివెళ్లిన ఘటన శనివారం కలకలం రేపింది. స్థానికులు ఉదయం పత్తి చేను వైపు వెళ్లగా శిశువు అరుపులు వినిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సంచిలో చుట్టి ఉన్న ఆడ శిశువును సురక్షితంగా బయటకు తీశారు. అనంతరం శిశువును కాగజ్‌నగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. విషయం తెలుసుకున్న బాల సంరక్షణ అధికారి మహేశ్ తన సిబ్బందితో కలిసి ఆసుపత్రికి చేరుకున్నారు. ఒక రోజు వయసున్న ఆ పసికందును మెరుగైన సంరక్షణ కోసం బాల సంరక్షణ కేంద్రానికి తరలించారు.



కన్నపేగు బంధాన్ని తెంచుకుని పసికందును అడవి పాలు చేసిన వారిపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## రసవత్తరంగా ఎడ్ల బండ్ల పోటీలు



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని చిల్వకోడూరు గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవంలో భాగంగా శనివారం నిర్వహించిన ఎడ్ల బండ్ల పరుగు పోటీలు రసవత్తరంగా జరిగాయి .ఈ పోటీలో వివిధ గ్రామాల నుండి వచ్చిన ఎడ్ల బండ్లు పాల్గొనగా మొదటి,రెండవ బహుమతి సాధించినటువంటి తాళ్లగట్టు అంజన్న స్వామి, మాదాసు వెంకట శివ కి గ్రామ సర్పంచ్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్ మొదటి బహుమతిగా 21,016/ రూపాయలు, రెండవ బహుమతి గ్రామ ఉప సర్పంచ్ దీటి మహేష్ 10,016/మూడో బహుమతి గెలుపొందిన వారికి భీమ్ రాజు పల్లి 6వ వర్డ్ సభ్యులు రేవల్ల అల్లుడు రాజయ్య గౌడ్ గంగవ్వ 5,016/రూపాయలు అందజేశారు .ఇట్టి ఎడ్లబండ్ల పోటీలను తిలకించడానికి గ్రామ ప్రజలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి వీక్షించారు .అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం చుట్టూ ఎడ్ల బండ్లు ,ట్రాక్టర్లు తిప్పడం జరిగింది .బహుమతి ప్రధనోత్సవ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ వివిధ గ్రామాల సర్పంచులు మ్యాక స్వామి, వెంగలాపూర్ సర్పంచ్ రామ్ రెడ్డి, నంది పల్లె సర్పంచ్ ఈర్నాల రాజేశ్వరరావు, రంగదామునిపల్లె సర్పంచి జెల్లా అఖిలఅనిల్,భీమరాజుపల్లి సర్పంచ్ గంగచారి, లక్ష్మీ పూర్ గ్రామ సర్పంచ్ కాసం రాజశేఖర్, ఆత్మకూర్ సర్పంచ్ రాజం పోచమ్మ తిరుపతి, చిల్వకోడూర్ గ్రామ వార్డు సభ్యులు ఓరగంటి లచ్చయ్య, గంధం కోమల నర్సయ్య, కంపెల్లి మనీషా శ్రీకాంత్, తోట్ల సంధ్యారాణి సురేష్ ,మాజీ సర్పంచులు వెంకటేశం, రాజిరెడ్డి, చిర్ర గంగాధర్ కందుకూరి శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్క రాజయ్య, చిల్వకోడూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండి బుజ్జన్న,పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ జంగం నాగయ్య ,మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి మజ్జు తదితరులు పాల్గొన్నారు.

## దేవుడు శాసించాడు... మానవుడు అనుసరిస్తాడు

మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**ప్రజాపక్షం/జగిత్యాల :**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జీవన్ రెడ్డిని శనివారం రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు కలిసి కాంగ్రెస్ పార్టీ మారవద్దంటూ రెండు గంటలకు పైగా చర్చలు జరిపారు. అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఎవరొచ్చి మాట్లాడినా తగ్గేది లేదని దేవుడు ఏలా శాసిస్తే మానవుడు అలా అనుసరిస్తాడన్నారు. దీంతో కార్యకర్తలు జీవన్ రెడ్డికి మద్దతుగా నినాదాలు చేశారు.

## రేపు స్పెషలిస్ట్ డాక్టర్లచే ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం /పెగ్గడపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, పెగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 23న సోమవారం ఉదయం 10:00 గంటలకు భారీ ఉచిత స్పెషలిస్ట్ డాక్టర్లచే వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ప్రత్యేక ఆదేశాల మేరకు ఏర్పాటు చేస్తున్న ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులు రోగులకు అందుబాటులో ఉంటారు. జనరల్ మెడిసిన్, గైనకాలజీ (స్త్రీ ప్రసూతి నిపుణులు), పీడియాట్రిక్స్ (పిల్లల నిపుణులు), డెంటల్ (దంత నిపుణులు), ఆర్థోపెడిక్ (ఎముకల నిపుణులు), మరియు ఆప్తమాలజీ (కంటి వైద్యులు) ఈ శిబిరంలో పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందిస్తారు.ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ మాట్లాడుతూ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య పరీక్షల నిమిత్తం వచ్చే లబ్ధిదారులు తమ వెంట ఆధార్ కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని ఆయన సూచించారు. మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు అందరూ సహకరించి ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రంజాన్ వేడుకల్లో మండల అధ్యక్షుడు

**ప్రజాపక్షం/ముత్తారం :** గత నెల రోజుల నుండి దైవ ప్రార్థనలు ఉపవాస దీక్షలతో పవిత్ర రంజాన్ చివరి రోజు ఈద్‌ఉల్‌ఫితర్ పండుగ సందర్భంగా అడవి శ్రీరాంపూర్ లో జరుగుతున్న ప్రార్థన స్థలానికి వెళ్లి ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅందరి జీవితాల్లో సుఖశాంతులు, ఆరోగ్యం, ఆనందం నింపాలని ఆశించారు. వీరితోపాటు యూత్ కాంగ్రెస్ నాయకులు లక్కం రాజు పాల్గొన్నారు. మరియు మైనార్టీ సోదరులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాంద్ పాషా,ముత్తారం మండల మైనార్టీ అధ్యక్షులు వాజీద్ పాషా, గృహానికి వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎఎంసి వైస్ చైర్మన్ మద్దెలరాజయ్య,ముత్తారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మైదంబండ సర్పంచ్ బియ్యాని శివకుమార్,అడవి శ్రీరాంపూర్ గ్రామ శాఖ అధ్యక్షులుదేశిని రాజేశం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్కం ప్రభాకర్,కొట్టే ఉపేందర్, అనవేన తిరుపతి, చిలువేరి లక్ష్మణ్,రామ్ రాజయ్య,తదితరులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పేకాటరాయుళ్ళ అరెస్ట్



**ప్రజాపక్షం/నిజాంసాగర్:**నిజాంసాగర్ మండలంలోని కొమలంచ గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో తమ పోలీసు బృందంతో దాడులు నిర్వహించి ముగ్గురు పేకాటరాయుళ్ళను అరెస్టు చేసినట్లు నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ తెలిపారు. పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ 990 నగదు స్వాదీనం చేసుకుని వారి వద్ద ఉన్న 3 సెల్ ఫోన్లు స్వాదీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా పేకాట కేంద్రాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు









**ప్రజాపక్షం/పెద్దపల్లి:** శనివారం రోజున అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. నెల రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు పాటించిన ముస్లిం సోదరులు, శనివారం ఉదయం ఈద్గాలకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పెద్దపల్లి జిల్లాలోని గోదావరిఖని, రామగుండం, సుల్తానాబాద్, మంథని పట్టణాలలో అత్యంత భక్తిశ్రద్ధలతో వేడుకలను నిర్వహించారు.పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి రోడ్డులో ఉన్న ఈద్గా వద్ద ము స్లింలు భారీ సంఖ్యలో చేరి సామూహిక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ. గంగాజమునా తహజీబ్‌కు నిదర్శనంగా హిందూ ముస్లింలు కలిసిమెలిసి పండుగలు జరుపుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు,పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

**మెట్‌పల్లిలో:**మెట్‌పల్లి పట్టణంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని వె ంకట్రావుపేట ఈద్గా వద్ద ఘనంగా నమాజ్ ప్రార్థనలు నిర్వహించబడ్డాయి. ఈ సం దర్భంగా ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక నమాజ్‌లు. ప్రార్థనలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ హాజరై మైనారిటీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సహకారంతో పండుగను శాంతి, సౌహార్ద వాతావరణంలో విజయవంతంగా నిర్వహించగలిగామని పేర్కొన్నారు.వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల నాయకులు, స్థానిక ప్రముఖులు, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

**గొల్లపల్లి :** ఉపవాసాలు ,ప్రార్థనలు , దాన ధర్మాలతో నెల రోజులపాటు నియమనిష్టలతో గడిపిన ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ (ఈద్‌ఉల్‌ఫితర్ ) పర్వదినాన్ని శనివారం మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.ఉదయం మసీదుల్లో ప్రత్యేక నమాజ్ నిర్వహించి అల్లాహ్‌కు ప్రార్థన చేశారు.గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని చిల్వాకోడూరు,తిరుమలాపూర్ (పిడి ), అగ్గిమల్ల ,లక్ష్మీ పూర్ గ్రామాల్లో గల ముస్లిం సోదరులు నూతన దుస్తులు ధరించి చిన్నా పెద్దా తేడా లేకుండా మసీదులు,ఈద్గాల వద్ద ముస్లింలు భక్తి శ్రద్ధలతో మత గురువులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఆయా గ్రామాల్లో మజీద్ కమిటీ పెద్దలు ,పార్టీల నాయకులు,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

**జగిత్యాల :**ముప్పై రోజుల ఉపవాస దీక్షల అనంతరం ముస్లింలు జరుపుకునే అత్యంత ముఖ్యమైన పర్వదినం రంజాన్‌ను జగిత్యాల జిల్లాలో శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామాల్లో ఉన్న ఈద్గాలు, మసీదులు, ప్రత్యేక ప్రార్థనలు, ప్రసంగాలతో హోరెత్తాయి. ఈ సందర్భంగా ముస్లీంలు నూతన దుస్తులు ధరించి చిన్నా, పెద్దా తేడా లేకుండా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వేలాది మంది ముస్లీంలు భక్తి శ్రద్ధలతో అల్లాను ప్రార్థించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, చైర్మన్లు అడువాల జ్యోతి, తాటిపర్తి విజయలక్ష్మి , గిరి నాగభూషణం, గోలి శ్రీనివాస్ తదితరులు వేడుకల్లో పాల్గొని ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జీనత్ పర్వీన్ మున్నా తదితరులు ఉన్నారు.

**ఎల్లారెడ్డిపేట:**ముప్పైరోజుల కఠిన ఉపవాసం దీక్ష తర్వాత రంజాన్ పండగ వేళ ముస్లీం సోదరులు పవిత్ర రంజాన్ వేడుక జరిపారు.శనివారం వేకువజామునే ముస్లీం సోదరులు మసీద్ లో సాముహికంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం ఒకరినొకరు రంజాన్ ఈద్ ముబారక్ తెలుపుకొని అలయ్‌బలయ్ చేసుకున్నారు.తదనంతరం తమ కుటుంబసభ్యులను కలుసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.హిందు ముస్లీం సోదరులు కలిసి ఐకమత్యంతో ఈద్‌ముభారక్ అంటూ ఆలింగనం చేసుకున్నారు.కార్యక్రమంలో ముస్లీం సోదరులు,ప్రజాప్రతినిధులు ఉన్నారు.

**కాసిపేట :**కాసిపేట మండలంలో ముస్లిం సోదరులు శనివారం ఈద్‌ఉల్‌ఫితర్ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేసిన ముస్లింలు శనివారం ఉదయం ఈద్గాకు భారీ సంఖ్యలో చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా ఖురాన్‌లోని ఆధ్యాత్మిక సందేశాలను వివరించారు. వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో మౌలానా, ముస్లిం సోదరులు, స్థానిక ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**సిర్పూర్ టి :**సిర్పూర్ టి మండలంలో ముస్లిం సోదరులు శనివారం రంజాన్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ముస్లిం ప్రజలు ఈద్గా వద్దకు చేరుకుని ప్రత్యేక నమాజ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లాహ్‌కు ప్రార్థనలు చేస్తూ శాంతి, సౌభ్రాతృత్వం, సమాజాభివృద్ధి కోసం ఆకాంక్షించారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ షకీల్ మాట్లాడుతూ రంజాన్ పండుగ శాంతి, సహనం, సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఈద్గా వద్దకు చేరుకుని ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

**బోథ్ :**బోథ్ పట్టణ కేంద్రంలో ఈద్గా వద్ద రంజాన్ పండుగ వేడుకలో పాల్గొన్నా బోథ్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్,ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ మాసం సహనం,త్యాగం,ప్రేమ,సౌహార్దానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు.సమాజంలో ఐక్యత,సోదరభావం పెంపొందించడంలో ఈ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,ముస్లిం పెద్దలు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**ఎడపల్లి:**రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నెల రోజులుగా ఆధ్యాత్మిక చింతనలో గడిపిన ముస్లింలు, ధానధర్మాల పండుగలా భావించే ఈద్‌ఉల్‌ఫితర్(రంజాన్) ను శనివారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. సామరస్య భావాలకు, సమున్నత జీవన విధానానికి ప్రతీకగా, పరస్పర ప్రేమ, శాంతి, సహనాన్ని ప్రబోధించిన రోజుగా భావించే ఈద్‌ఉల్‌ఫితర్ సందర్భంగా మండల కేంద్రంతో పాటు నెహ్రూనగర్, జాన్కంపేట్, కుర్నాపల్లి, ఏఆర్పీ క్యాంప్ గ్రామాల్లో ముస్తాబు చేసిన ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈద్ ఉల్‌ఫితర్‌ను దానధర్మాల పండుగగా భావించి నిరుపేదలను విస్మరించకూడదనే ఉద్దేశ్యంతో ముస్లింలు తమకు తోచిన మేరకు దానం చేశారు. పండుగ రోజున ముస్లింలు ఉదయమే స్నానాలు చేసి కొత్త బట్టలు ధరించి ఈద్గాల వద్ద మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మసీదులో, ఈద్గాలో ప్రార్థనల అనంతరం మత పెద్దల సందేశాలను శ్రద్ధగా విని ఒకరినొకరు ఆలింగనాలు చేసుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**నిజామాబాద్ :**రంజాన్ పవిత్ర మాసంలో గతనెల రోజులుగా ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరులు శనివారం రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. మత సామరస్యానికి ప్రతీక అయిన రంజాన్ పండగను జిల్లాలో ప్రత్యేక ప్రార్థనలతో జరుపుకున్నారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్ ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నగర మేయర్ ఉమారాణి ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపారు.

**కమ్మర్‌పల్లి :**మండలంలో ముస్లిం సోదరులు శనివారం రంజాన్ పండగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. భక్తిశ్రద్ధలతో ఈద్గాల వద్ద ప్రత్యేక సామూహిక ప్రార్థనలు చేసి ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఆప్యాయంగా రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షంచారు. ఈద్ ఉల్ ఫితర్ పండగను భక్తిశ్రద్ధలతో సోదరభావంతో ఘనంగా జరుపుకున్నారు. రంజాన్ నెల ముగిసిన తర్వాత జరుపుకునే ఈ పండగ ముస్లింలకు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. ఒక నెల రోజుల పాటు రంజాన్ ఉపవాసం చేసిన అనంతరం నెలవంక దర్శనంతో షావ్వల్ మాసం ప్రారంభమవుతుంది. ఆ నెల మొదటి రోజున ఈద్ పండగను జరుపుకుంటారు. శనివారం అల్లాకు కృతజ్ఞతలు తెలిపే రోజుగా కూడా భావిస్తారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు అహ్మద్, అజ్మత్ పాషా, అబ్దుల్ అజాహారోద్దీన్, సల్మాన్, యూనుస్, నయాన్, మహ్మద్ సమీత్, సమీర్, షాహిద్, మహ్మద్ సాజిత్, అమీర్, ఆఫ్రీద్, సోఫియాన్, ఆషిక్, ఆరిఫ్ పాల్గొన్నారు.







## మహిళ సమైక్య భవనాన్ని పరిశీలించిన డిఆర్‌డిఎపిడి



ప్రజాపక్షం/-బైంసా:బైంసా మండలంలోని దే గాం గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణాన్ని డిఆర్‌డిఏ పిడి విజయలక్ష్మి పరిశీలించారు.త్వరలోనే పనులు పూర్తి చేయాలని దేగాం సర్పంచ్ సిరం సుష్మారెడ్డికి సూచించారు.అనంతరం పంచాయతీ కార్యాలయంలో ఉపాధి హామీ పనుల విషయమై మాట్లాడారు.ప్రభుత్వం ఇచ్చిన నిధులను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పనులు చేపట్టాల్సింది గా సూచించారు.గ్రామానికి వచ్చిన సందర్భంగా సర్పంచ్ అధికారులను సన్మానించారు.కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం రమేష్,ఉప సర్పంచ్ శివాజీ,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య..

ప్రజాపక్షం/సారంగాపూర్:సారంగాపూర్ మండలంలోని చించొలి(బి) గ్రామానికి చెందిన పల్లెర్ల పెద్ద సాయన్న (61) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం మృతుడు గత కొన్ని సం,రాల క్రితం అప్పుల పాలయ్యి ఇల్లు అమ్ముకోవడం జరిగింది.మూడు నెలల నుండి ఎటువంటి పని చేయకుండా ఆర్థిక పరిస్థితి బాగాలేక మద్యానికి మానిసయ్యి చించోలి(బి)లో మద్యం సేవించి తాగిన మత్తులో గ్రామ శివారులోని పాత ఎస్‌హెచ్ 44 రహదారి పక్కన ఆర్టీవో కార్యాలయానికి వెళ్ళు దారిలో చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందాడు.మృతుడి భార్య పల్లెర్ల నర్సవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.మృతుడికి ఇద్దరు కుమారులు కాగా ఒకరు దుబాయిలో ఉండగా,ఇంకొకరు నిర్మల్ లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నారు.

## లోకేశ్వరం మండలం వ్యాప్తంగా రంజాన్ వేడుకలు

ప్రజాపక్షం/లోకేశ్వరం :లోకేశ్వరం మండలంలోని మండల కేంద్రంతో పాటు కాండ్లీ,రాజుర నగర్,పీప్రీ అయా గ్రామాలలోని రంజాన్ వేడుకలు ముస్లిం పెద్దలు సోదరులు ఈద్గా వద్ద ప్రార్థనలు చేసి అలింగనం చేసుకొని రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ నెలరోజులపాటు ఉపవాస దీక్షలు చేపట్టి భక్తిశ్రద్ధతో ప్రార్థనలు చేసి అందరూ ఆరోగ్యంగా ఉండాలని సుఖ సంతోషాటతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థనలు చేయడం జరగుతుందని తెలిపారు.

## రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే,మున్సిపల్ చైర్మన్

ప్రజాపక్షం/బైంసా :రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం లకు ఎమ్మెల్యే పవార్ రామ రావ్ పటేల్,శుభాకాంక్షలు తెలియజేశారు. బిజెపి నాయకులు ఫిరోజ్ ఖాన్ ఇంటికి వెళ్లి పండుగ సంబరాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే,మున్సిపల్ చైర్మన్ తుమొల్ల,దత్తాత్రిని,కౌన్సిలర్ లను,సర్పంచ్‌లను నాయకులను సన్మానించారు.అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ ఖుతిజా ఇద్రిజ్ బేగ్ నివాసం లో,మీర్జాపూర్ గ్రామం లోని మాజీ ఎం.పి.పి అబ్దుల్ రజాక్ ఇంట్లో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు.

## బిసి, ఎస్‌సి సంఘాలకు ఇస్తామన్న నిధులు ఏవి?



ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :బిసి, ఎస్‌సి సంఘాలకు ఇస్తామన్న నిదులు తెలంగాణ రాష్ట్రంలో ఎండమావులు గానే ఉన్నాయని, ఇస్తామంటున్నారే గాని ఇచ్చేది ఏమైనా ఉందా అని బిఆర్‌ఎస్ నిజామాబాద్ నగర అధ్యక్షుడు సిర్ప రాజు అన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఎస్‌సి సెల్ అధ్యక్షుడు నీలగిరి రాజుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిసిలకు లక్ష కోట్లు ఇస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాల కాలం కాలయాపన చేసిందన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తానని చెప్పి ఇప్పటివరకు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. మునిసిపల్ ఎన్నికల్లో బిసిలను అడ్డుపెట్టుకొని ఓట్లు దండుకునే ప్రయత్నం చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వంలో ఎస్‌సిలకు సంబంధించి ఎలాంటి స్కీములు రుణాల గురించి మాట్లాడిన వారు లేరన్నారు. ఈ బడ్జెట్‌లో ముమ్మాటికి ఎస్‌సి బిసిలకు అన్యాయం జరిగిందన్నారు. కార్యక్రమంలో సుజిత్ సింగ్ ఠాకూర్, సత్యప్రకాష్, బిసి అధ్యక్షుడు గాండ్ల లింగం, జమాల్‌పూర్ రమేష్, చింతకాయల రాజు, మాకు రవి, నరేష్ గౌడ్, బగ్గాలి అజయ్, అగ్గు సంతోష్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కోశాధికారిగా భక్తవత్సలం నియామకం



ప్రజాపక్షం/నిజామాబాద్ :తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాలతో జిల్లా, నగర నూతన కమిటీలను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కాటిపల్లి నగేష్‌రెడ్డి, నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణలు ప్రకటించారు. పార్టీ జిల్లా కోశాధికారిగా సీనియర్ నాయకుడు, బాపూజీ వచనాలయం చైర్మన్ భక్తవత్సలం (ఢిల్లీ) నియమితులయ్యారు. ఈ సందర్భంగా భక్తవత్సలం మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా పార్టీ కోశాధికారిగా అవకాశం కల్పించిన సిఎం రేవంత్‌రెడ్డి, అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, మహ్మద్ అలీ షబ్బీర్, సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి, తాహెర్‌బిన్ హందాన్‌లకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా భక్తవత్సలంను తన స్వగృహంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ శాలువతో ఘనంగా సన్మానించారు.

## వాహనాలు తనిఖీ నిర్వహించిన ఎస్సై



ప్రజాపక్షం/లోకేశ్వరం :లోకేశ్వరం మండలంల్లోని అవర్గా ఎక్స్ రోడ్ వద్ద ఎస్సై అశోక్ వాహనాలు తనిఖీలు,డ్రంక్అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు.ఎస్సై అశోక్ మాట్లాడుతూ.వాహన దారులు సరైన పత్రాలు వెంబట ఉంచుకోవాలని మద్యం తాగి వాహనాలు నడపా రాదని మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని హెల్మెట్ ప్రతి ఒక్కరు ధరించాలని హెల్మెట్ వాహనదారులకు సురక్షితమని ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటించాలని పాటించనిచో చర్యలు పైన్లు తప్పవని ఎస్ అశోక్ తెలిపారు.

## గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టనుందా?

ప్రజాపక్షం / నందిపేట్:రాష్ట్రంలో మారుమూల గ్రామాల రోడ్లు తారుగా మారనున్నాయి. శనివారం అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ బడ్జెట్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు ప్రభుత్వం 2083 కోట్లు అదనంగా పెంచింది. ఈ డబ్బుతో మారుమూల గ్రామాల రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పన వంటి వాటికి ఖర్చు చేయనున్నారు. చాలా గ్రామాలకు రోడ్లు గుంతలు పడి అధ్వాన్నంగా ఉన్నాయి. వీటి కోసం ప్రభుత్వం ఈ నిదులు ఖర్చు చేయనుంది. ఎన్నో ఏళ్ల గ్రామస్తుల కల నెరవేరనుంది. ఇంతేకాకుండా గ్రామీణ స్వచ్ఛభారత్ మిషన్, మహిళా సంఘాలకు మరిన్నినిధులు ఖర్చు చేయనుంది. దీంతో ప్రజలలో సంతోషం వ్యక్తం అవుతుంది. ఈ శాఖలకు 33,688 కోట్లు కేటాయించింది.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్



ప్రజాపక్షం/పెగడపల్లి : మతసామరస్యానికి మరియు సోదరభావానికి వేదికగా నిలిచే రంజాన్ పండుగ వేడుకలు పెగడపల్లి మండలంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పెగడపల్లి మండలబి.ఆర్.ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ హైదర్ సమ్రిన్‌దంపతుల ఆహ్వానం మేరకు, బతికపల్లి గ్రామంలోని వారి స్వగృహానికి మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు వెళ్లి షేక్ హైదర్ కుటుంబ సభ్యులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసి,వారితో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. పవిత్ర రంజాన్ మాసం నేర్పే క్రమశిక్షణ, త్యాగగుణం అందరికీ స్ఫూర్తిదాయకమని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాల పండుగలను గౌరవించుకోవడం మన సంస్కృతి అని వారు కొనియాడారు. తమ పిలుపును మన్నించి విచ్చేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు లోక మల్లారెడ్డి,బిఆర్‌ఎస్ నాయకులు ఇరుగురాల ఆనందం,కోరుకంటి రాజేశ్వరరావు, మాదారపు కరుణాకర్ రావు, నర్రా బొంబాయి రాజిరెడ్డి, ఉప్పులంచ లక్ష్మ ణ్, సాయిని రవి,నాగుల రాజశేఖర్,క్యాస రఘునందన్,తడగొండ నరేష్,సర్పంచులు కాశెట్టి వీరేశం,ఎల్కటూరి రవి,స్థానిక ప్రజాప్రతినిధులు,బిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 24 న పెద్దపల్లి మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : తేదీ 24/03/2026 రోజున స్థానిక ఐటిఐ కళాశాలలో నాలుగో తరగతి కొరకు స్పోర్ట్స్ స్కూల్ ఆన్‌లైన్ అప్లై చేసుకున్న విద్యార్థులకు సెలక్షన్స్ నిర్వహించడం జరుగుతుందని ఎంఇఒ టి సురేందర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ లో అప్లై చేసుకున్న విద్యార్థులు సెప్టెంబర్ 1.2017 , ఆగస్టు 31. 2018 మధ్య జన్మించి ఉండాలనీ ,ప్రస్తుతం 3వ తరగతి చదువుతూ ఉండాలనీ, ఆన్‌లైన్‌లో అప్లై చేసుకున్న ఫామ్ తో పాటు మంగళవారం 24/3/2026 ఉదయం 8 గంటలకి స్థానిక ఐటిఐ కళాశాల మైదానంలో క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందనీ, ఆన్లైన్లో అప్లై చేసిన అభ్యర్థులు హాజరు కావాలని, సెలెక్ట్ అయిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని ఎస్‌జిఎఫ్ మం డల కన్వీనర్ శైలజపిడి తెలిపారు.

## వైభవంగా లక్ష్మి వెంకటేశ్వర కల్యాణోత్సవం




ప్రజాపక్షం /మల్లాపూర్ : మండలంలోని గుండంపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు.వేకువజామున స్వామివారి ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా తీసుకొచ్చి కొండపై ఉన్న ఆలయ మండపంలో లక్ష్మి వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ అర్చకులు వేదమంత్రాలతో కన్నుల పండువగ జరిపించారు.అంతకు ముందు కొండ కింద ఆలయానికి వెళ్లి ప్రధాన మార్గంలో ముఖద్వారానికి కోరుట్ల విజయ హాస్పిటల్ డాక్టర్ రేగొండ రాజేష్, టీపీసీసీ నాయకుడు కృష్ణారావు తో కలిసి భూమి పూజ చేశారు.అనంతరం కళ్యాణాన్ని తిలకించిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డప్పుల పద్మ నరసయ్య, ఏఎంసీ చైర్మన్ పుష్పలత మాజీ సర్పంచులు భూపెల్లి దేవయ్య లక్ష్మి రెడ్డి,ధన రేకుల మల్లు సంతోష్ యాదవ్ ,నర్సయ్య,గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ,హనుమాన్ దీక్ష పరులు భక్తులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియం చేసుకోవాలి

ప్రజాపక్షం/మల్లాపూర్ : మల్లాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీన మల్లాపూర్ గ్రామపంచాయతీలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని క్లబ్ మండల అధ్యక్షుడు రేవేల్లి తిరుపతి అన్నారు. ఈ మేరకు శనివారం శిబిరానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో విష్ణు ,రామా గౌడ్, ప్రభాకర్ రావు ,రాజేష్ జీవన్, రాజేందర్ రెడ్డి ,లక్ష్మి రెడ్డి,మురలీధర్ ,తదితరులున్నారు.

## రెండు లక్షల కొత్త పెన్షన్‌లు

ప్రజాపక్షం / నందిపేట్ :తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా రెండు లక్షల కొత్త పెన్షన్‌లు ఇవ్వనున్నట్టు ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రకటించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త పెన్షన్లు ఇవ్వలేదు. ఇన్ని రోజులలో సుమారు 19 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఇందులో నుంచి ప్రభుత్వం వివిధ కారణాలు చూపి మూడు లక్షల వరకు దరఖాస్తులు తొలగించింది. అందుకే కొత్తగా ఇచ్చే పెన్షన్‌లను విచారించి ఇవ్వనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. పాత పెన్షన్‌లను పెంచలేదు. ఎట్టకేలకు కొత్త పెన్షన్లు రానున్నాయి.

## 24న నందిపేట్ తైబజార్ వేలం పాట

ప్రజాపక్షం / నందిపేట్ :నందిపేట్ మేజర్ గ్రామ పంచాయతీ వేలం పాట ఈనెల 24న నిర్వహించనున్నట్టు గ్రామ కార్యదర్శి మహేందర్ తెలిపారు. దీనిలో పాల్గొనేవారు రెండు లక్షల సాల్వెంట్ సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. వారాంతపు సంతకు 50 వేలు, రోజువారి మార్కెట్‌కు 30 వేలు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని కార్యదర్శి చెప్పారు. ఇది ఒక్క సంవత్సరం వరకే నని చెప్పారు.

## చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 23న నిర్వహించనున్న ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమన్ని విజయవంతం చేయాలని బీజేపి పిలుపునిచ్చినట్లు బీజేపి మండల పార్టీ అధ్యక్షుడు బంగారు మహేష్ తెలిపారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను అమలు చేయడంలో పూర్తిగా ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వం తన వైఖరిని వెంటనే మార్చుకునేలా ఒత్తిడి తేవడనికి ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల నాయకులు, కార్యకర్తలు, యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయాలన్నారు.

## పంచాయతి ఉద్యోగులను తొలగించే అధికారం కొత్త సర్పంచ్‌లకు లేదు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** గ్రామ పంచాయితీలలో పనిచేస్తున్న ఉద్యోగులను (మల్టీ పర్పస్ వర్కర్లు) తొలగించే అధికారం కొత్తగా వచ్చిన సర్పంచ్, పంచాయితి కార్యదర్శులకు లేదని పంచాయితి రాజ్ కమిషనర్ ఆదేశాలు జారీ చేసారని పంచాయితి ఉద్యోగుల సంఘం, జేఏసీ జిల్లా అధ్యక్షులు మల్లాచారి, జేఏసీ రాష్ట్ర మీడియా ఇంచార్జి, జనగామ జిల్లా కార్యదర్శి మురళి, తెలంగాణ గ్రామ పంచాయితి ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాపర్తి రాజు శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. వారి వెంట నాయకులు గూడూరు భాస్కర్, ప్రభాకర్, శ్రీనివాస్, మల్లేష్, బాలనర్సయ్య, రమేష్, పాషా, నాగయ్య, బాబు గౌడ్, వెంకన్న, రామచంద్రం, శ్రీశైలం, తదితరులున్నారు.

## లయన్స్‌క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** లయన్స్‌క్లబ్ ఆఫ్ పాలకుర్తి వారు 202526 సంవత్సరంలో నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమాలు, శాశ్వత ప్రాజెక్టులకు సంబంధించిన జిల్లా గవర్నర్ అధికారిక సందర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా గవర్నర్ లయన్ డా. చంద్రశేఖర్ ఆర్య సహకారంతో అవసరార్థులకు దుప్పట్లు పంపిణీ చేయడం, ఎండ తీవ్రతలతో ఇబ్బంది పడుతూ తోపుడు బండ్లపై చిరు వ్యాపారం చేసుకుంటున్న వారికి గొడుగులు అందజేయడం జరిగింది. అదేవిధంగా లయన్స్‌క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో డా. శరత్ ఐ హాస్పిటల్ సౌజన్యంతో గూడూరు గ్రామంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ ప్రసాద్, జోన్ చైర్మన్ చంద్రశేఖర్, బాధ్యులు కృపాకర్, సంతోష్, రాఘవరావు, విజయ్, జైపాల్‌రావు, రవీందర్, పాల్గొన్నారు.

## ప్రణవ్‌తో కోలాట మహిళ బృందం

**ప్రజాపక్షం/కమలాపూర్:** మండలంలోని దేశరాజుపల్లి గ్రామంలో ఒక శుభకార్యానికి కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ వొడితల ప్రణవ్ కోలాట బృందంతో ఫోటో దిగారు. కోలాట బృందం సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మహిళల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని, మహిళలతో ఆయన అన్నారు. ఈ ఫోటోతో ఫంక్షన్ కు వచ్చిన వ్యక్తులను ఎంతగానో ఆకట్టుకునే విధంగా ఉందని తిలకించారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారకంగానికి మొండిచేయి



**ప్రజాపక్షం/నర్సంపేట :** తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మొండి చెయ్యి చూపిందని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య ( ఏఐఎఫ్‌డిఎస్) తెలంగాణ రాష్ట్ర కమిటి సభ్యులు మార్త నాగరాజు అన్నారు. నర్సంపేట పట్టణంలోని ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 3,24,234 కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయించిందని,అందులో కేవలం 26,674 కోట్లే 2026–27 ఆర్థిక సంఘం కేటాయింపులలో విద్యారంగానికి బడ్జెట్ లో కేటాయించిన నిధులు 8.22శాతం మాత్రమే, 2025–26 ఆర్థిక సంఘంలో 7.6శాతం కేటాయించగా ఈ సారి ఆ కేటాయింపులు 8.22శాతం మాత్రమేనన్నారు. ఈ రెండు బడ్జెట్‌లలో వ్యత్యాసం కేవలం 0.6శాతం మాత్రమే. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ 18శాతం నిధులు కేటాయించాలని నివేదిక ఇచ్చింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి ప్రసంగాల్లో సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని తేటతెల్లం అవుతుందన్నారు. ఈ పద్దులలో కేటాయించిన కేటాయింపుల్లో 80శాతంపై గా కేవలం జీతాలకే సరిపోతుందని మీరు అంటున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలలే కానీ, విద్యామిషన్ నివేదిక అంటున్న తెలంగాణ పబ్లిక్ పాఠశాలలే కానీ ఎలా ఏర్పాటు చేస్తారన్నారు. మరోవైపు మౌలిక సదుపాయాలు లేక ప్రాథమిక పాఠశాలలు నుండి యూనివర్సిటీల వరకు విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో బడ్జెట్‌లో విద్యకు నామమాత్ర కేటాయింపులు చేయడం, విద్యావ్యవస్థను సమూలంగా అభివృద్ధి అనేది ముఖ్యమంత్రి పెదవుల్లో తప్ప ఆచరణలో లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాకేష్, వంశీ, అజయ్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి



**ప్రజాపక్షం/నర్సంపేట:** బిజెపి ప్రభుత్వం పోరాడి సాధించుకున్నటువంటి 29 కార్మిక చట్టాలను రద్దుచేసి దాని స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం వలన కార్మిక వర్గం సమ్మె చేసే హక్కును యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కును వేతనాలను పెంచుకునే హక్కును కోల్పోతారని, లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దుచేయాలని ఐఎఫ్టియు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అన్నారు. శనివారం నర్సంపేట మండలంలోని బాంజిపేట వద్ద ఉన్న గోదాం వద్ద కార్మికులతో కలిసి పోస్టర్స్ ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 ఏప్రిల్ 1వ తేది నుండి అమల్లోకి వస్తున్న లేబర్ కోడ్స్ కార్మిక వర్గానికి ఉరితాలు కానున్నాయని, కనుక దేశ కార్మిక వర్గానికి మరణ శాసనాలైనా నాలుగు లేబర్ కోళ్లను వెంటనే రద్దు చేయాల్సిన అవసరం బిజెపి ప్రభుత్వానికి ఉన్నదని, కార్మిక వర్గ ప్రయోజనాలను బహుళజాతి కంపెనీల ప్రయోజనాలకు తాకట్టు పెట్టడాన్ని ఉపచారించుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం రూపొందించిన రూల్స్ రద్దు చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో అధికారులు ఉన్నటువంటి రేవంత్ రెడ్డి సర్కార్ లేబర్ కోడ్‌లను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయమంటూ అసెంబ్లీ ద్వారా ఒక తీర్మాణంను ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి కార్మిక మంత్రిత్వ శాఖకు పంపాలని రేవంత్ రెడ్డి సర్కార్‌ను డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నర్సంపేట ఏరియా అధ్యక్షుడు బరిగెల కుమార్, నాయకులు మారపాక సుమన్, సుధాకర్, రవి, వరుణ్, రమేష్, పైడి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళీ అమ్మవారికి లక్ష మల్లెపూలతో పుష్పార్చన



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో వసంత నవరాత్ర మహోత్సవాలు మూడవ రోజుకు చేరుకున్నాయి. మూడవ రోజు కార్యక్రమం శనివారంలో భాగంగా ఉదయం ప్రభాత సేవ, నిత్యాహ్నికం జరుపడిన పిమ్మట కల్పోక్త ప్రకారం వసంత నవరాత్ర ఉత్సవాల సందర్భంగా జరుపాల్సిన విశేష జపహోమార్చనాభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి లక్ష మల్లె పూలతో అర్చన జరిపి అమ్మవారికి నివేదనలు సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ జరిపారు. శనివారం నిర్వహించిన లక్ష పుష్పార్చన కార్యక్రమానికి వరంగల్ ప్రముఖ న్యాయవాది భాస్కరవజ్ఝల పురుషోత్తం భవానీ దంపతులు వ్యవహించారు. సెలవుదినం కూడా కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. దేవాలయాన్ని సందర్శించిన భక్తులకు సరిపడు ప్రసాదాలు, మంచినీటి సౌకర్యం, క్యూలైన్లు తదితర ఏర్పాట్లు ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, గాండ్ల స్రవంతి, బింగి సతీష్, తదితరులు పర్యవేక్షించారు.

## హిందూ ముస్లిం భాయి భాయి



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** రంజాన్ పండుగ పర్వదినం పురస్కరించుకొని, మండల కేంద్రంలో, ముస్లిం సోదరులకు, శనివారం, మండల కేంద్రంలోని, ముస్లిం సోదరులకు, మసీదు వద్ద, పలాయ్ బల్లై తీసుకొని, స్నేహపూర్వకంగా, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు, ఏదునూరి వీరన్న, ముస్లిం సోదరులకు, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వీరన్న మాట్లాడుతూ, ముస్లిం సోదరులకు, రంజాన్ పండుగ పవిత్రమైన రోజు అని వారు అన్నారు. మన దేశంలో, మన హిందువులకు, మన పండుగలు ఎంత పవిత్రమైందో, ముస్లింలకు, రంజాన్ పండుగ, పవిత్ర పండుగ ముస్లిములు జరుపుకుంటారని, హిందూ ముస్లిం బాయ్ బాయ్ అని వారు అన్నారు. మండలంలోని, ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి అఫ్జల్, ఎండి గౌస్, జానీ, ఈ సుబ్ అన్వర్, ముస్తఫా, ఇన్యూస్, భాష్మియా, జాంగిర్, జలీల్, పాల్గొన్నారు.

## 2025 ఎస్ఎస్‌సి స్పాట్ పారితోషకం వెంటనే విడుదల చేయాలి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** 2025 ఏప్రిల్ నెలలో మండే ఎండలను సైతం లెక్క చేయకుండా బాధ్యతలతో పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనంలో పాల్గొన్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు పారితోషకం, ఆర్థిక సంవత్సరం ముగింపుకు వచ్చినా కూడా, ఇవ్వడానికి ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడం సరైన విధానం కాదని, మరల ఇప్పుడు 2026 ఏప్రిల్ నెలలో 10వ తరగతి జవాబు పత్రాలు మూల్యాంకనంలో పాల్గొనాలంటే వారికి మనసు ఎలా వస్తుందని, ప్రభుత్వం ఆదర్శవంతంగా ఉండాల్సిందిగా, వెంటనే జవాబు పత్రాలు మూల్యాంకనం పారితోషకాన్ని విడుదల చేయలని ప్రభుత్వాన్ని బిసి టీచర్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షులు తుమ్మ తిరుపతి, ప్రధాన కార్యదర్శి కందకట్ల సురేష్‌లు డిమాండ్ చేశారు.

## సోమనాథ్ జ్యోతిర్లింగ దర్శనం అనుభూతి పొందాలి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** 28 మార్చి 2026 సాయంత్రం 5గంటల నుండి రాత్రి 8గంటల వరకు వీరబ్రహ్మేంద్ర స్వామి ధ్యాన మండపం, భద్రకాళి దేవాలయం పక్కన, హనుమకొండ నందు జరుగునని, వెయ్యి సంవత్సరాలు ప్రాచీన సోమనాథ జ్యోతిర్లింగాల దివ్య దర్శనం చేసుకొని అనుభూతి పొందాలని, అందరూ అహ్వానితులేనని నిర్వాహకులు సంజీవ్ గురూజీ తెలిపారు. ద ఆర్ట్ ఆఫ్ లివింగ్ వారి ఆధ్వర్యంలో సోమనాథ్ జ్యోతిర్లింగాల దివ్యదర్శనం అనుభూతి పొందాలని, సోమనాథ్ సపర్య పూజా, ధ్యానం, సత్సంగం, ప్రసాద వితరణ, స్వామివారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి డెలికేట్ మెంబర్ రమేష్

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని టిపిసిసి డెలికేట్ మెంబర్ నల్గొండ రమేష్ శనివారం రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ నెల అంటేనే శాంతి, సహనం, సేవా భావానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తోట హరీష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు టింగిలికార్, హుస్సేన్ జి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల కమిటీ అధ్యక్షునిగా జనగాం రవి

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండలంలోని నల్లగుంట గ్రామానికి చెందిన జనగాం రవిని ఆ గ్రామ దేవాలయాల కమిటీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉగాది పర్వదిన నూతన శ్రీ పరాభవ నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని రామాలయంలో గ్రామస్తులంత హాజరై ఉగాది పంచాంగ శ్రవణంలో పాల్గొని పచ్చడి స్వీకరించారు . తర్వాత నల్ల గుంట గ్రామ దేవాలయాల అభివృద్ధి కమిటీ గ్రామ సర్పంచ్ భూక్య శ్రీదేవి శంకర్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామస్తులంతా కలిసి అధ్యక్షునిగా జనగాం రవి ని ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా పిన్ రెడ్డి సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులుగా శానం రఘు, బొజ్జం జయ, కోశాధికారిగా కాంతాల నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సాద రమేష్, కార్యదర్శులుగా రామగిరి శ్రీనివాస్, పెంచాల దీపక్, బూస సంతోష్, గౌరవ అధ్యక్షులు గా మందల చిన్న వెంకటరమణారెడ్డి, గౌరవ సలహాదారులుగా 14 మందిని సభ్యులుగా 30 మందిని అన్ని కులాల నుండి తీసుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు జనగాం రవి మాట్లాడుతూ గ్రామస్తులు పెట్టిన బాధ్యతలను మేము ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఎలాంటి ద్వేషాలకు పోకుండా అందరిని కలుపుకొని గ్రామ దేవాలయాల అభివృద్ధికి గ్రామస్తుల సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తానని తెలిపారు.

## 23న రామప్ప దేవాలయం హుండీ లెక్కింపు

**ప్రజాపక్షం/వెంకటాపూర్ (రామప్ప) :** ఈనెల 23 సోమవారం రోజున పాలంపేట గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి రామప్ప దేవస్థానం హుండీలు లెక్కింపు జరుగుతుందని దేవాలయం కార్య నిర్వహణాధికారి ఇమ్మడి భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. మేడారం మరియు మహాశివరాత్రి ల జాతర సందర్భంగా వచ్చిన హుండీల ఆదాయాన్ని సోమవారం ఉదయం 11 గంటలకు లెక్కింపు జరుగుతుందని సంబంధిత శాఖ అధికారులు హుండీల లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనాలని ఈవో భాస్కర్ కోరారు.